క్రికెట్ బెట్టింగ్‌ను ప్రోత్సహించేలా హోర్డింగ్స్ ఏర్పాటు

షాపింగ్ మాల్ మేనేజర్ సహా అడ్వర్టయిజ్‌మెంట్ సంస్థపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: ప్రజలను క్రికెట్ బెట్టింగ్‌కు ప్రోత్సహించేలా హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్ మేనేజర్ సహా అడ్వర్టయిజింగ్ సంస్థ నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌లోని సిటీ సెంటర్ మాల్‌లో ఖుషీ అడ్వర్టయిజ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లో క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించిన భారీ హోర్డింగ్‌లు పెట్టారు. ఈ మేరకు సమాచారం అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఈ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడంతో జనం బెట్టింగ్‌ల వైపు ఆకర్షితులవుతున్నారని, ఇలాంటి హోర్డింగ్స్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ బంజారాహిల్స్ ఎస్ఐ సయీద్ ఇచ్చిన ఫిర్యాదుతో సిటీ సెంటర్ మాల్ మేనేజర్ అసిమ్ ముంతాజ్ సిద్దిఖీ, ఖుషీ అడ్వర్టయిజింగ్ సంస్థ సేల్స్ మేనేజర్ వోలేటి శ్రీనివాస్‌రావు, సంస్థ సీనియర్ మేనేజర్ సుబ్రహ్మణ్యపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, ఇతర అధికారులు

సైబర్ వారియర్స్.. బాధితులకు అండగా ఉండాలి

వారియర్స్‌కు కొత్త సిమ్, సెల్‌ఫోన్లు అందజేత

సైబరాబాద్ సీపీ, అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): సైబర్‌క్రైమ్ బాధితులకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉండే సైబర్ వారియర్స్ అండగా నిలిచి.. వారికి కావాల్సిన సహకారాన్ని అందించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి సూచించారు. ఆయా పోలీస్‌స్టేషన్లలోని సైబర్ వారియర్స్‌కు కొత్త నంబర్‌తో కూడిన సెల్‌ఫోన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ.. సైబర్ నేరాలు ప్రమాదకరంగా పెరుగుతున్నాయని, వాటిని ఎక్కడికక్కడే కట్టడి చేస్తూ మోసాల బారిన పడిన బాధితులకు వేగంగా సేవలందించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందుకు సైబర్ వారియర్లు కూడా మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. సైబర్ బాధితులకు ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియదని, స్టేషన్‌లో ఉండే వారియర్స్ ప్రత్యేకంగా సైబర్ బాధితులకు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. సైబర్ క్రైమ్ బ్యూరో అందించిన ప్రత్యేక నంబర్లకు బాధితులు ఫోన్ చేయగానే స్పందిస్తూ.. వారికి తగిన మార్గనిర్దేశం చేయాలన్నారు. బాధితులకు 1930, సైబర్‌క్రైమ్.జీవోవి.ఇన్‌కు ఫిర్యాదు చేయించడం, వారి ఫిర్యాదు స్టేటస్ గూర్చి వివరించడం, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో ఫిర్యాదు చేసే బాదితులను సంప్రదించి.. వారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైమ్స్ ఇన్‌చార్జి డీసీపీ నర్సింహ, ఏసీపీ రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు రమేశ్, రవి, నరేందర్, శంకర్‌రెడ్డి, అజయ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారి దాడి

వెంగళరావునగర్, ఏప్రిల్ 2: బేరమాడుతున్నాడనే కోపంతో వినియోగదారుడిపై ఓ పండ్ల వ్యాపారి దాడికి పాల్పడ్డాడు. మధురానగర్ పోలీసుల కథనం మేరకు.. బోరబండ నివాసి డీ మార్ట్ సేల్స్ అడ్మిని స్ట్రేటర్ కె.ఎస్.వినయ్ చంద్(51) రాజీవ్ నగర్ రోడ్డు నంబర్- 1 లో పండ్లు కొనేందుకు వెళ్లారు. బేరం అడుతున్నాడని ఆవేశానికి లోనైన పండ్ల వ్యాపారి ఆజం(21) దాడికి పాల్పడ్డాడు. వినియోగదారుడి ముఖంపై కొట్టడమే కాకుండా.. తీవ్ర పదజాలంతో దుర్భాషలాడాడు. బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి మృతి కేసులో.. నిర్మాణ సంస్థ ఉద్యోగి అరెస్టు

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: రక్షణ చర్యలు లేకుండా పనులు నిర్వహిస్తూ.. వృద్ధుడి మృతికి కారణమైన ఘటనలో నిర్మాణ సంస్థకు చెందిన సైట్ ఇన్‌చార్జిని ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. షేక్‌పేట సమీపంలోని మినీ గుల్షన్ కాలనీకి చెందిన గులామ్ మహ్మద్ (78) విశ్రాంత బీహెచ్ఈఎల్ ఉద్యోగి. ఆదివారం సాయంత్రం మసీదులో ప్రార్థనలు ముగించుకుని.. బైక్‌పై టోలీచౌకి వైపు వెళ్తున్న క్రమంలో అండర్‌గ్రౌండ్ సివరేజ్ లైన్ కోసం తవ్విన భారీ గోతిలో గులామ్ మహ్మద్ పడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన గులామ్ మహ్మద్‌ను జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడి కుమారుడు మహ్మద్ అమీర్ సయీద్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సరైన బారికేడ్లు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అయ్యప్ప ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సంస్థ సైట్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌ను మంగళవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులోని ఇతర నిందితుల కోసం గాలిస్తున్నారు.

ప్రేమపేరుతో మోసం కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: ఫేస్‌బుక్‌లో పరిచయమైన యువతిని పెళ్లి పేరుతో మోసం చేసి.. ముఖం చాటేసిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువతి (32) జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని గాయత్రీహిల్స్‌లో ఉంటూ బ్యూటీపార్లర్‌లో పనిచేస్తున్నది. ఫేస్‌బుక్ ద్వారా ఆమెకు పరిచయమైన రవికుమార్ ప్రేమిస్తున్నానని చెప్పి.. సన్నిహితంగా ఉంటున్నాడు. పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి.. ఆమె వద్ద నుంచి పలు సందర్భాల్లో అవసరం పేరుతో రూ.15 లక్షలు తీసుకున్నాడు. అయితే, ఇటీవల తనకు డబ్బులు అవసరం ఉన్నదని, డబ్బులు తిరిగి ఇవ్వాలని యువతి కోరింది. డబ్బులు ఇవ్వకపోవడంతోపాటు పెళ్లి విషయం దాటేస్తున్నాడు. ఫోన్ చేస్తున్నా ఎత్తకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మాకు ప్రాణహాని ఉంది

వెంగళరావునగర్, ఏప్రిల్ 2 :కబ్జాదారుడు దినేశ్ కచ్వాతో తమ ప్రాణాలకు హాని ఉన్నదని ఆగ్రా స్వీట్స్ యజమాని అజిత్ ఘోష్ భార్య, కుమార్తె బసుమతి ఘోష్, అనామిక ఘోష్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఎల్లారెడ్డిగూడలోని తమ స్వీట్ షాపులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ తండ్రి అజిత్ ఘోష్ వద్ద నమ్మకంగా ఉంటూ.. తండ్రి చనిపోయిన వెంటనే ఇంట్లోకి వచ్చి షాపు తాళం చెవులు అడిగి తీసుకెళ్లి కబ్జా చేశాడని పేర్కొన్నారు. మోతీనగర్‌లోని ఆగ్రా స్వీట్స్, మరో బ్రాంచ్‌ను కబ్జా చేసేందుకు రౌడీలు, గూండాలతో వచ్చి దౌర్జన్యానికి దిగితే.. తాము ప్రతిఘటించామన్నారు. న్యాయస్థానం ద్వారా షాపును స్వాధీనం చేసుకుంటే.. ఇప్పటికీ బెదిరింపులు అపడం లేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పలు నంబర్లతో ఫోన్‌చేసి చంపుతామని బెదిరిస్తున్నారని, అతడి నుంచి తమ ప్రాణాలకు హాని ఉన్నదని వాపోయారు. ఇప్పటికే సనత్ నగర్, బోరబండ, మధురానగర్ పోలీస్ స్టేషన్లలో దినేశ్ కచ్వాపై కేసులు నమోదయ్యాయని, అయితే, ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. పోలీసులు తగిన చర్యలు తీసుకుని, తమకు రక్షణ కల్పించాలని కోరారు.

మామపై అల్లుడి దాడి.. మృతి

మియాపూర్, ఏప్రిల్ 2: కుటుంబ తగాదాల నేపథ్యంలోఅల్లుడు దాడి చేయడంతో మామ మృతి చెందాడు. మియాపూర్ ఎస్ఐ దశరథ్ కథనం ప్రకారం.. ప్రేమ్‌నగర్ నివాసి కిష్టయ్య (75) కూతురు వివాహం కొండపల్లి రవికుమార్‌తో జరిగింది. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కిష్టయ్య.. తన కూతుర్ని ఎందుకు వేధిస్తున్నావంటూ అల్లుడిని ప్రశ్నించడంతో.. మామపై ఆగ్రహం పెంచుకున్న రవికుమార్ కర్రతో దాడి చేశాడు. తలకు తీవ్రగాయం కావడంతో కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్యాస్ లీకై.. పేలుడు బాలుడికి గాయాలు

ఎగిరిపడిన ఇంటి రేకులు.. ఆస్తినష్టం

జవహర్‌నగర్‌లో విషాదం

జవహర్‌నగర్, ఏప్రిల్ 2: గ్యాస్ లీకై బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జ్యోతిరావుకాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. జ్యోతిరావుకాలనీ నివాసి మల్లేశ్, భార్య కవిత, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. భార్య కిరాణా దుకాణం నిర్వహిస్తుండగా, భర్త కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం భార్యాభర్తలు పనులకు వెళ్లగా.. పిల్లలు పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్నం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన పిల్లల్లో చిన్న కుమారుడు బన్నీ ఇంట్లోకి వెళ్లి లైట్ వేశాడు. అప్పటికే ఇంట్లో గ్యాస్ లీకై ఉంది. లైట్ వేయడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి.. బాలుడికి అంటుకున్నాయి. లీకేజీతో పేలుడు సంభవించి.. ఇంటి రేకులు ఎగిరిపడ్డాయి. గోడలు పగిలిపోయాయి. ఆస్తి నష్టం జరిగింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా.. బాలుడిని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులను వివరాలు అడుగగా.. ఫిర్యాదు రాలేదని తెలిపారు.

పెట్టుబడుల పేరుతో మోసం

నిందితుడి కోసం గాలిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: పెట్టుబడుల పేరుతో జనం వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి.. మోసం చేసిన వ్యాపారి కోసం జూబ్లీహిల్స్ పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. వైజాగ్‌కు చెందిన శేషంరావు నిరంజన్ వ్యాపారి. బీటీఎస్ గ్రీన్‌ఫీల్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బీటీఎస్ మైన్స్ అండ్ మినరల్స్ లిమిటెడ్, భరత్ తన్మయి ఎస్టేట్స్.. తదితర సంస్థలు నిర్వహిస్తున్నాడు. తమ సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలని, స్థలాలు విక్రయిస్తామని పలువురిని నమ్మించి.. వారి వద్ద నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేశాడు. నిరంజన్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, జూబ్లీహిల్స్‌కు చెందిన టి.రఘురామ్ వద్ద నుంచి కూడా ఇదే విధంగా రూ.37.5 లక్షలు తీసుకున్న నిరంజన్.. మోసం చేయడంతో నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. కేసు విచారించిన నాంపల్లి కోర్టు నిందితుడికి 6 నెలల జైలు శిక్షతో పాటు తీసుకున్న మొత్తానికి రెట్టింపు మొత్తం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన నిరంజన్‌ను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చాలని జూబ్లీహిల్స్ పోలీసులను కోర్టు ఆదేశించింది. తాజాగా.. న్యాయస్థానం వారెంట్ కూడా జారీ చేసింది. దీంతో అతడి కోసం జూబ్లీహిల్స్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

భయంతో ఆత్మహత్య

మన్సూరాబాద్, ఏప్రిల్ 2: కారు నడుపుతూ రోడ్డు ప్రమాదానికి కారణమైన ఓ వ్యక్తి భయాందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వనస్థలిపురంలోని ఎఫ్‌సీఐకాలనీకి చెందిన గుమ్మడి రితీష్‌రెడ్డి (30)వ్యాపారి. దిల్‌సుఖ్‌నగర్ నుంచి ఎన్టీఆర్‌నగర్‌లోని ఆధ్యా ఆస్పత్రికి మంగళవారం మధ్యాహ్నం 12.10 గంటల సమయంలో కారులో వచ్చి పార్కింగ్ చేశాడు. భయాందోళనతో ఉన్న అతడు ఆస్పత్రి 4వ అంతస్తుకు వెళ్లి.. కిటికీలో నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ప్రమాదం భయంతో..

నగరంలో కారులో వెళ్తున్న రితీష్‌రెడ్డి ఓ వ్యక్తిని ఢీకొట్టాడని, అతడికి తీవ్ర గాయాలు కావడంతో బాధితుడికి సంబంధించిన ఇద్దరు యువకులు రితీష్‌రెడ్డిని బైకుపై వెంబడించడంతో భయాందోళనకు గురయ్యాడని తెలిసింది. రోడ్డు ప్రమాదంపై బాధితులు కేసు నమోదు చేయిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

నగరంలో నకిలీ నోట్ల చలామణి

ఆరుగురు సభ్యులున్న ముఠా అరెస్టు

రూ. 36.5 లక్షల నకిలీ కరెన్సీ స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): నగరంలో నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఓ ముఠాను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.36,35,500 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ రష్మీపెరుమాళ్ కథనం ప్రకారం.. గుంటూరు పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన మురళీకృష్ణ అక్కడ కిచెన్ ఇన్‌చార్జీగా పనిచేస్తుంటాడు. మరోపక్క నకిలీ నోట్లను ప్రింటింగ్ చేసి, సర్క్యులేట్ చేయడంతో.. గతంలో కావాలి రూరల్, తెనాలి రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో అరెస్ట్ అయ్యాడు. ఇతడిపై మూడు పాత కేసులు ఉన్నాయి. 2023లో పటాన్‌చెరులో నివాసముండే తమిళనాడుకు చెందిన ఖాదర్‌మైదీన్‌తో పరిచయం ఏర్పడింది. ఇతడు గృహోపకరణాలు వాయిదాల పద్ధతిలో విక్రయిస్తుంటాడు. కాగా, అతడితో కలిసిన మురళీకృష్ణ నకిలీ నోట్ల తయారీ గూర్చి చర్చించాడు. ఇందులో భాగంగానే కంప్యూటర్, కలర్ ప్రింటర్, మిల్క్ వైట్ పేపర్, ఐరన్ బాక్స్, గ్రీన్ షైనింగ్ లేబుల్.. తదితర సామగ్రిని సమకూర్చుకొని, నకిలీ నోట్లు ప్రింట్ చేశారు. ప్రింట్ అయిన లక్ష నకిలీ నోట్లను ఖాదర్‌మైదీన్‌కు విక్రయించాడు. ఈ క్రమంలోనే బేగంబజార్‌లో కుక్కర్ మిక్చర్ రిపేరింగ్ చేసే హితీష్‌కు కూడా ఖాదర్ విక్రయించాడు. ఆ తరువాత వాటిని హితీష్ ఓపెన్ మార్కెట్‌లో సర్క్యులేట్ చేసేందుకు కొంత కమీషన్‌తో దశరత్ కుమార్ పర్మార్, మలి రాజురామ్, ప్రవీణ్‌కుమార్ మలీలకు అందజేశాడు. ఈ నకిలీ నోట్ల సర్క్యులేట్ అవుతున్న విషయం ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు తెలిసింది. దీంతో బేగంబజార్ పోలీసులతో కలిసి ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నకిలీ నోట్లతో పాటు ప్రింటింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ముమ్మరంగా తనిఖీలు

రూ.3.61 లక్షల నగదు పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): లోకసభ ఎన్నికల నియమావళి అమలులో భాగంగా గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.3.61 లక్షల నగదు, రూ. 49,169 విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్ రాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 179.91 లీటర్ల లిక్కర్‌ను కూడా సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు, ఇతర వస్తువులపై ఆరు ఫిర్యాదులు రాగా.. వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు పేర్కొన్నారు. నలుగురిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 97 లైసెన్స్ ఆయుధాలు డిపాజిట్ చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.3.32 కోట్ల నగదు, కోటి 14 లక్షల రూపాయల విలువ గల ఇతర వస్తువులను కూడా పట్టుకున్నట్లు కమిషనర్ వివరించారు.

మంగళ్‌హాట్‌లో.. కోటిన్నర స్వాధీనం

అబిడ్స్, ఏప్రిల్ 2: ఎలాంటి పత్రాలు లేకుండా కోటిన్నర రూపాయలు తరలిస్తున్న వాహనాన్ని ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం పట్టుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సౌత్- వెస్ట్ జోన్ డీసీపీ డి.ఉదయ్‌కుమార్ రెడ్డి, గోషామహల్ ఏసీపీ కె.వెంకట్‌రెడ్డి, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేశ్ మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. మంగళ్‌హాట్ పరిధిలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఓ వాహనంలో ఉన్న మూడు బ్యాగుల్లో భారీ మొత్తంలో నగదు కనిపించింది. వాహనంలో ఉన్న మియాపూర్‌కు చెందిన రవిచంద్ర, గంగారాం, శ్రీనివాస్‌ను విచారించగా.. నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపించలేదు. దీంతో నగదును మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఇది హవాలా డబ్బుగా పోలీసులు అనుమానిస్తున్నారు. సీజ్ చేసిన కోటిన్నర నగదును ఐటీ శాఖకు అప్పగించనున్నట్లు డీసీపీ తెలిపారు.

రూ.19.5 లక్షలు కొట్టేసిన సైబర్-చీటర్స్

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): ట్రేడింగ్ టిప్స్ పేరుతో నగరానికి చెందిన ఓ బాధితుడి నుంచి సైబర్‌నేరగాళ్లు రూ.19.5 లక్షలు కాజేశారు. బాధితుడు వాట్సాప్ నంబర్‌కు ట్రేడింగ్‌కు సంబంధించిన అలయాంజ్ గ్లోబల్ వీఐపీ పేరుతో ఓ మెసేజ్ వచ్చింది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌పై వారానికి రెండు ట్రైనింగ్ క్లాసులు ఉంటాయని సూచించారు. బాధితుడు ట్రేడింగ్ ఖాతా ఓపెన్ చేసి, రూ.10 వేల నుంచి రూ. 15 వేల వరకు షేర్స్ కొన్నాడు. అయితే, దీనితో లాభాలు ఎక్కువగా రావని వెల్త్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో రూ.5 లక్షలు పెటుబడి పెట్టాలని, 20 లక్షలు స్టూడెంట్ వర్చువల్ లోన్ ఇప్పిస్తానని, ఇందులో ఒకనెల వడ్డీ ఉండదంటూ సూచించారు. అయితే, రూ. 21.7 లక్షలు పెట్టుబడి పెట్టి, షేర్స్ మొదట్లో కొనడంతో అధిక లాభాలొస్తాయంటూ నమ్మించి, ఆ మొత్తాన్ని సైబర్‌నేరగాళ్లు డిపాజిట్ చేయించారు. అందులో నుంచి రూ. 2.2 లక్షలు లాభం వచ్చిందంటూ విత్‌డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పించారు. మిగతా డబ్బు డ్రా చేసుకోవాలంటే.. 20 శాతం పన్ను చెల్లించాలంటూ షరత్ విధించి, వాట్సాప్ గ్రూప్‌లో నుంచి బాధితుడి నంబర్‌ను తొలగించారు. దీంతో బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మైనర్‌కు శిక్ష..

కాచిగూడ, ఏప్రిల్ 2: ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన 17 ఏండ్ల బాలుడికి కోర్టు రెండేండ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. కాచిగూడ ఏసీపీ వి.రఘు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. నిందితుడు 2023, డిసెంబర్ 4వ తేదీన చెప్పల్‌బజార్‌లో ద్విచక్ర వాహనం దొంగిలించాడు. బాధితుడు కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వాహనం చోరీ చేసిన బాలుడిని అరెస్టు చేసి, జువైనల్ హోంకు తరలించారు. మంగళవారం ఆ బాలుడిని కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం నిందితుడికి రెండేండ్లు జైలు శిక్షతో పాటు రూ.10 వేల (పేరెంటల్ బాండ్) జరిమానా విధించినట్లు కాచిగూడ ఎస్సై డి.సుభాష్ తెలిపారు.

దారి దోపిడీ.. ముగ్గురి అరెస్టు

అబిడ్స్, ఏప్రిల్ 2 : జల్సాలకు అలవాటు పడిన నలుగురు దారి దోపిడీకి పాల్పడగా.. మంగళ్‌హాట్ పోలీసులు 24 గంటల్లో కేసును ఛేదించి ముగ్గురిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మహేశ్ గౌడ్ కథనం ప్రకారం.. నాంపల్లి యూసుఫేన్ దర్గా వద్ద నివాసముండే రషీద్ సోమవారం రాత్రి చార్మినార్ ప్రాంతంలో ఉన్న తన లాడ్జికి వెళ్లేందుకు ఆటోలో బయలుదేరాడు. మంగళ్‌హాట్ ఆర్య సమాజ్ ప్రాంతం వద్దకు ఆటో చేరుకోగానే.. నలుగురు దుండగులు యాక్టివా వాహనాలపై వచ్చి.. ఆటోను ఆపి కత్తితో బెదిరించారు. చేతులను కట్టివేసి రషీద్ జేబులో ఉన్న రూ.5,300 నగదును లాక్కొని పరారయ్యారు. బాధితుడు మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం సాయంత్రం పురానాపూల్ ప్రాంతంలో వాహనాల తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చాంద్రాయణగుట్ట ప్రాంతానికి చెందిన అబ్దుల్ రెహాన్(20), మహ్మద్ సోహెల్(21), షేక్ అఫ్రోజ్ (20)ను అదుపులోకి తీసుకుని విచారించగా.. దారి దోపిడీకి పాల్పడినట్లు అంగీకరించారు. దీంతో ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి యాక్టివా వాహనం, రూ. 3,100 నగదు, కత్తి, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు షాబాజ్ పరారీలో ఉన్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

PLOT FOR SALE

★కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హ